క్లుప్తంగా

ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



నర్సంపేట రూరల్ : ఉగాది పండుగ పురస్కరించుకొని శోభకృత్ నామ సంవత్సర త్రైత సిద్ధాంత క్యాలెండర్‌ను పోలీస్ స్టేషన్ ఆవరణలో నర్సంపేట టౌన్ సీఐ పులి రమేష్, ఎస్సై బొజ్జ రవీందర్‌రావు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కమిటీ అధ్యక్షుడు ఓంప్రకాశ్, విక్రమ్, శశిరేఖ, నిర్మల, శరత్, పద్మ, కట్టయ్య, నర్సింహరావు, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల సర్వే



చెన్నారావుపేట : వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలను బుధవారం వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో ఏఈఓ సంపత్, వీఆర్‌ఏ రాజు, సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని ఏఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, ప్రశాంత్, రమేష్ తదితరులు ఉన్నారు.

దుస్తుల అందజేత



చెన్నారావుపేట : చెన్నారావుపేట, పాత మగ్దుంపురం, బోజేర్వు గ్రామాలలో పని చేస్తున్న జీపీ కార్మికులకు, పాత్రికేయులకు ప్రముఖ నాయకులకు ఉగాది పర్వదినం సందర్భంగా ఈజేఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్రబెల్లి మదన్‌మోహన్‌రావు నూతన దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామలింగం, నూకల కృష్ణ, గంగిడి మానిక్ రెడ్డి, కేసరి సాంబరాజు, వనపర్తి మల్లయ్య, గంగిడి కవిత, బానోతు వీరమ్మ, సదయ్య, హంస రామకృష్ణ, నరేష్ ఉన్నారు.

పరామర్శ



రాయపర్తి : మండలంలోని బంధనపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త డెక్క ఎల్లయ్య భార్య యాకలక్ష్మి మృతిచెందగా ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి పూస మధు, సర్పంచ్ దీప్లా నాయక్, మార్కెట్ డైరెక్టర్ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ పసులాది పూర్ణచందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్కపల్లి రమేష్, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చెన్నారావుపేట : మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన పల్లకొండ ఆగయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. కాగా ఏకలవ్య సంఘం అధ్యక్షుడు పులిశేరు జంపయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కటుంబానికి ఆర్థికసాయం అందించి, పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పల్లకొండ తిరుపతి, పులిశేరు సమ్మయ్య, వెంకటేష్ ఉన్నారు.

గుంతల రోడ్డుపై కేటీఆర్‌కు ట్వీట్

చెన్నారావుపేట : చెన్నారావుపేట మండల కేంద్రం నుంచి ఉప్పరపల్లి మీదుగా మచ్చాపురం వరకు గల రోడ్డు గుంతల మయంగా మారింది. దీంతో ఉప్పరపల్లి గ్రామ యువకులు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు రోడ్డుకు సంబంధించిన ఫొటోలతో ట్వీట్ చేశారు. త్వరగా రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. కాగా నేడు దుగ్గొండి మండలంలో పంటలను పరిశీలించడానికి వస్తున్న సీఎం కేసీఆర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి ఏర్పాటు చేసుకుంటున్నట్లు గ్రామ యువజన నాయకులు పరికి మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

వర్ధన్నపేట: పంచాంగ శ్రవణం వినిపిస్తున్న వేద పండితులు



చెన్నారావుపేట: సిద్ధేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



రాయపర్తి: రామాలయంలో పంచాంగ శ్రవణం..



రాయపర్తి: సన్నూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



ఘనంగా ఉగాది వేడుకలు



జిల్లావ్యాప్తంగా ప్రజలు ఉగాది వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే స్నానాలు ఆచరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉగాది భక్ష్యాలు, పచ్చడిని సేవించి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా మండలాల్లోని శివాంజనేయస్వామి దేవాలయం, శ్రీ వేంకటేశ్వరాలయం, షిర్డిసాయిబాబా దేవాలయాల్లో పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉగాది పంచాంగం గ్రహచారం, దేశ రాజకీయ, సామాజిక వ్యవహారాలు, రైతులకు ధన ధాన్యం, పాడి పంటలపై వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



గీసుకొండ: కొమ్మాలలో..



నల్లబెల్లిలో ఉగాది వేడుకల్లో పంచాంగ శ్రావణం చేస్తున్న అర్చకులు



చెన్నారావుపేట: పంచాంగం చెబుతున్న అర్చకులు



సంగెం: కుంటపల్లిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు



చెన్నారావుపేట: లింగగిరిలో..



రాయపర్తి: పెర్కవేడులో పంచాంగ శ్రవణం..



నెక్కొండ: పంచాంగ శ్రావణంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు, ప్రజలు



నర్సంపేట రూరల్: మహేశ్వరంలో..



దుగ్గొండి: నాచినపల్లి రామాలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న రమేష్‌మూర్తి



ఉగాది పచ్చడి



ఉగాది పచ్చడి తయారు చేస్తున్న కుటుంబీకులు



ఖానాపురం: పంచాంగ శ్రవణంలో పాల్గొన్న అర్చకుడు వేణుచార్యులు, స్థానికులు

బొమ్మ భల్లూకం.. కోతులు పరార్

వర్ధన్నపేట : కోతుల బెడదతో రైతులు సాగు చేస్తున్న పంటలకు తీవ్రనష్టం వాటిల్లుతోంది.. దీంతో పంటలు వేయాలంటేనే అన్నదాతలు జంకుతున్నారు.. ఏమి చేయాలో పాలుపోవడం లేదు. ఈ క్రమంలో ఓ రైతుకు ఓ ఆలోచన తట్టింది. వెంటనే దానిని అమలు చేయడంతో పంట చేల వద్దకు కోతులు రావాలంటేనే భయపడుతున్నాయి. వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన రైతు దుబ్బు ఐలయ్య తనకున్న రెండెకరాల్లో ఓ ఎకరంలో కూరగాయాలు, మరో ఎకరంలో వేరుశనగ పంట వేశాడు. ఎంత కాపలా ఉన్న కోతులు పంటను నాశనం చేస్తున్నాయి. దీంతో తనకు వచ్చిన ఆలోచనతో గడ్డి, ప్లాస్టిక్ కవర్‌తో ఎలుగుబంటి బొమ్మను తయారు చేసి పంట చేను వద్ద నిలపడంతో కోతులు దూరం నుంచి చూసి భయపడి పారిపోతున్నాయని సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. పంట రక్షణ కోసం వినూత్న ఆలోచన చేసిన ఐలయ్యను తోటి రైతులు అభినందించారు.



రైతు తయారు చేసిన బొమ్మ ఎలుగుబంటి

'డిపోకు నష్టం రాకుండా కాపాడుకుంటాం'

పరకాల : పరకాల ఆర్టీసీ డిపోకు ఎలాంటి నష్టం కాకుండా కాపాడుకుంటామని స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. గత కొంతకాలంగా డిపో ఆర్టీసీ బస్సులను తగ్గించటంపై బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ సెంటర్ కూడలిలో బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించారు. డిపోపై ఆర్టీసీ అధికారులు చేస్తున్న కుట్రలను మానుకోవాలంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఏసీపీ శివరామయ్యతో పాటు ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం కృపాకర్‌రెడ్డి, ఆర్టీసీ డీఎం బీఆర్‌ఎస్ నాయకుల ఆందోళన వద్దకు చేరుకొని శాంతింపజేశారు. ఆందోళన అనంతరం ఆర్టీసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ డిపోను ఎత్తివేస్తున్నట్లు వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఇతర డిపోల నుంచి పరకాల ఆర్టీసీకి ఎలాంటి నష్టం జరిగినా ఊరుకునే ప్రసక్తేలేదని అధికారులకు స్పష్టం చేసిన ఆయన డిపోకు మరిన్ని కొత్తబస్సులు తీసుకరావాలని కోరారు. ఆదాయం లేని మార్గాల్లో కొన్ని బస్సులను నిలిపివేసిన మాట నిజమేనని అన్నారు. నష్టాలబాటలో ఉండే డిపోను లాభాల బాటలోకి వెళ్లేందుకు అధికారులు, కార్మికులు ఎంతగానో శ్రమించడం జరుగుతుందన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కొత్త బస్సులు, రద్దీగా ఉండే రూట్లలో అదనపు సర్వీసులు ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం కృపాకర్‌రెడ్డి అన్నారు.

పెద్దమ్మతల్లి బోనాలు



గీసుకొండ: ధర్మారంలో పెద్దమ్మ తల్లి గుడి వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు



సంగెం: పెద్దమ్మ తల్లికి బోనాలు తీసుకెళ్తున్న భక్తులు

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముదిరాజ్‌లు, యాదవులు, మున్నూరు కాపు, చాకలి తదితర కులాల వారు పెద్దమ్మ తల్లికి పూజలు చేసి మొక్కులు సమర్పించారు. మహిళలు సాయంత్రం బోనాలతో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు సుంకరి శివ, మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, కొమ్ముల కిషోర్, కొట్టె ముత్తిలింగం,ఎల్లమ్మ తల్లి పూజారులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో..

సంగెం : మండలంలోని తిమ్మాపూర్‌లో ముదిరాజ్‌ల ఆరాధ్యదైవం పెద్దమ్మతల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. బుధవారం ముదిరాజ్ కులస్తులు ఇంటింటి నుంచి బోనాలను తీసుకెళ్లి చెరువు వద్ద ఉన్న పెద్దమ్మతల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వానలు సకాలంలో కురవాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి పిల్లాపాపలతో అందరు సల్లంగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



సంగెం: లోహిత పోచమ్మగుడి వద్ద..

లోహితలో పోచమ్మతల్లి బోనాలు

సంగెం మండలంలోని లోహితలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. మిగిలిన గ్రామాల్లో ఆషాడం, శ్రావణ మాసంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ. కానీ లోహిత గ్రామంలో తరతరాలుగా ఉగాది రోజునే పోచమ్మ తల్లికి బోనాల వేడుకను ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.

వైభవంగా గుండబ్రహ్మయ్య జాతర



స్వామివారి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు



సంగెం: గుండబ్రహ్మయ్యను దర్శించుకుంటున్న భక్తులు

సంగెం : మండలంలోని గవిచర్ల గ్రామంలో గుండ బ్రహ్మయ్య జాతరను వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ పూజారి పిల్లలమర్రి కార్తీక్ ఇంటి నుంచి ఊరేగింపుగా ఉత్సవ విగ్రహాలను తీసుకుని వచ్చి గుడిలో ప్రతిష్ఠించారు. రాత్రిపూట ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు తదితర వాహనాలు గుడి చుట్టు తిరిగి గుండబ్రహ్మయ్యను దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు గవిచర్లతో పాటుగా మండలంలోని తీగరాజుపల్లి, షాపూర్, లోహిత, రామచంద్రాపురం, ఆశాలపల్లి తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్వతగిరి సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

రంగనాయకుల స్వామికి ప్రత్యేక పూజలు

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని వడ్లకొండ గ్రామంలో శోభకృత్ నామ సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని గుట్టపై నిర్వహించే రంగనాయకుల స్వామి జాతరలో భక్తులు, స్థానికులు బుధవారం అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు సర్పంచ్ ఆమడ గాని రాజుయాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పలయ్య, భక్తులు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



రంగనాయకుల స్వామి జాతరలో భక్తులు

వీరబ్రహ్మేంద్ర స్వామి శోభాయాత్ర

చెన్నారావుపేట : ప్రతీ ఏటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విశ్వ బ్రాహ్మణులు పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ మేరకు బుధవారం రాత్రి పంచ రంగుల జెండాతో పాటు బ్రహ్మేంద్రస్వామి చిత్రపటంతో వీధులలో ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట అధ్యక్షుడు రాసమల్ల సతీష్, ఉపాధ్యక్షుడు వజ్జంతి రంజిత్, కార్యదర్శి మడుప రాజు, కొండపర్తి గంగాధర్, కల్వచర్ల సదానందం, కృష్ణమోహన్, వజ్జంతి రమేష్, కల్వచర్ల సాంబయ్య, రమేష్, వెంకటచారి, నర్సింహాచారి, రాజు ఉన్నారు.



పంచరంగుల జెండాతో శోభాయాత్ర

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం



ప్రజా పోరుయాత్ర పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలు అమలు చేయడంలో విఫలమైందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఈనెల 25నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహించే సీపీఐ ప్రజా పోరుయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు తెలంగాణకు తీసుకురావాల్సిన హామీలను తీసుకురాకుండా భరోసా యాత్రల పేరుతో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను రెచ్చగొడుతూ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి, డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మిస్తామని కాలయాపన చేస్తోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, సీపీఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, నాయకులు గడ్డం నాగరాజు, సురేష్, మేడి రంజిత్, పాలక మహేష్, ఎండి.పర్వీన, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయంలో ధార్మిక కార్యక్రమాలు



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వరాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్తంగా ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నాలుగు రోజులు నిర్వహిస్తామని తిరుమల తిరుపతి ధర్మ ప్రచారక్, ప్రోగ్రాం కన్వీనర్ దాస్యం రంగనాథ్ స్వామి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సిద్ధేశ్వరాలయంలో బుధవారం రామాయణం, భగవద్గీత ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే భక్తి పాటలతో భజనలు చేశారు. చివరి రోజు శుక్రవారం మహిళలతో కుంకుమ పూజ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి రోజు సాయంత్రం 7గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతుందన్నారు. భజన బృందం ఇన్‌చార్జ్ కంచె ఐలయ్య, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.